బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 : చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండో శ్రీశైలంగా పేరొందిన చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏర్పాట్లపై రివ్యూ నిర్వహి స్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, చెర్వుగట్టు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ విగ్రహ నగరోత్సవం

- పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ : ఎల్లమ్మ ఆలయం వద్ద పూజలు చేసి ర్యాలీ ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

రామగిరి, ఫిబ్రవరి 7: నల్లగొండ పాతబస్తీ హనుమాన్ నగర్‌లో కొత్తగా నిర్మించిన అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించనున్న 18 అడుగుల ఏకశిలా విగ్రహం నగరోత్సవం(ఊరేగింపు) బుధవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మర్రిగూడ వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నిర్మాణ కమిటీ నిర్వహకులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. హైదరాబాద్ రోడ్డులో ఎన్‌జీ కళాశాల, గడియారం సెంటర్, తులసీ నగర్, వన్‌టౌన్ పోలీసు స్టేషన్, పాతబస్తీ చౌరస్తా, సంతోషిమాత ఆలయ హిందూపూర్ జంక్షన్ నుంచి రాత్రి ఆలయం వద్దకు విగ్రహం చేరింది. నగరోత్సవంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అలాగే మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కాంగ్రెస్,బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, ఆలయ కమిటీ నిర్వాహకులు బండారు ప్రసాద్, బైరు రాజయ్య, వీరెల్లి చంద్రశేఖర్, మాజీ ఎఎంసీ చైర్మన్ బొర్రసుధాకర్, మాజీ ఐసీడీఎస్ ఆర్‌ఓ మాలె శరణ్యారెడ్డి, కార్యదర్శి సందినేని జనార్ధన్, కౌన్సిలర్లు, ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్‌దళ్, హిందూవాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగొండ డీపీఆర్‌ఓ శ్రీనివాస్ బదిలీ

వెంకటేశ్వర్లు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7: నల్లగొండ డీపీఆర్‌ఓ పెద్ది శ్రీనివాస్‌ను మహబూబ్‌నగర్‌కు బదిలీ చేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్‌నగర్‌లో పనిచేస్తున్న వెంకటేశ్వర్లును నల్లగొండకు బదిలీ చేశారు. వెంకటేశ్వర్లు రెండ్రోజుల్లో భాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. శ్రీనివాస్ జిల్లాలో సుదీర్ఘంగా తపనిచేశారు.

బీఆర్‌ఎస్ బహిరంగసభపై నేడు సన్నాహక సమావేశం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7: ఈనెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ అధినేత, కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభపై గురువారం పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మధ్యాహ్నం 3గంటలకు మిర్యాలగూడ మండల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరు కానున్నట్లు తెలిపారు.

సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, పార్టీ మండలాధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు..

శివాలయం నిర్మాణానికి విరాళం

శాలిగౌరారం, ఫిబ్రవరి 7 : గురజాల గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి ఇటుకులపహాడ్ గ్రామ చైతన్య ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్ 1.50 లక్షల చెక్కును బుధవారం విరాళంగా అందజేశారు. మార్చి 23న శివాలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో తాను విరాళంగా అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 7: మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన మెండె సంధ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బాధితురాలిని బుధవారం పరామర్శించి రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ముస్తఫా, అబ్దుల్‌కరీం, వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నెల్లికల్లు గంగమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో భక్తుల తాగునీటి వసతి లేక ఇబ్బందులు పడుతుండడంతో పాండురంగారెడ్డి బోరు వేయించారు.

బహిరంగ ప్రకటన

తేది: 07-02-2024

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దిగువ తెలిపిన ఆస్తులను కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు **(1)** Ms. ప్రియాంక, తండ్రి శ్రీ కృష్ణారెడ్డి యొక్క నల్లగొండ జిల్లా, పెద్దవూర మండలం, చింతపల్లి గ్రామం వద్దగల ఎ. 03-24 గుంటల విస్తీర్ణం మొత్తంతో సర్వే నంబర్లు 74/6, 74/7, 74/1, 74/1/1, & 74/Eలో వ్యవసాయ భూమి యావత్తూ (పట్టా పాస్‌బుక్ నం. 28260150238), **(2)** ఎ. రవితేజ రెడ్డి, తండ్రి శ్రీ కృష్ణారెడ్డి యొక్క నల్లగొండ జిల్లా, పెద్దవూర మండలం, చింతపల్లి గ్రామం వద్దగల ఎ. 05-12-గుంటల విస్తీర్ణం మొత్తంతో సర్వే నంబర్లు 73/A, 75/A & 76/Aలో వ్యవసాయ భూమి యావత్తూ (పట్టా పాస్‌బుక్ నం. 28260 150236), **(3)** శ్రీ A కృష్ణారెడ్డి, తండ్రి శ్రీ గోపాల్ రెడ్డి యొక్క నల్లగొండ జిల్లా, పెద్దవూర మండలం, చింతపల్లి గ్రామం వద్దగల ఎ. 07-22 గుంటల విస్తీర్ణం మొత్తంతో సర్వే నంబర్లు 73/AA, 73/E, 75/AA, 75/E, 76/AA & 76/Eలో వ్యవసాయ భూమి యావత్తూ (పట్టా పాస్‌బుక్ నం. 728260150013),

ఎవరైనా వ్యక్తి ఏదేని అభ్యంతరం/టైటిల్/క్లెయిమ్/ప్రయోజనం కలిగి ఉంటే, వారు వ్రాత పూర్వకంగా అభ్యంతరాలతో 7 రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఎటువంటి అభ్యంతరాలు అందనట్లయితే, నా క్లయింట్ సేల్ డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకుసాగుతారు మరియు తరువాత ఏవేని అభ్యంతరాలు అందినా పరిశీలించబడవు.

సం/- దేవకర్ పి., అడ్వకేట్
ప్లాట్ నం. 180/P, త్రిమూర్తి కాలనీ, డోర్ నం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026, ఫోన్ (O):- 27055585/27716501, 27731757/27735558, మొబైల్: 9849025380

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

PLOT FOR SALE
★సూర్యపేట హైటెక్ బస్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233.00 Sq.yds గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, వెంటనే సంప్రదించండి: 7386961090
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా. చర్లపల్లి, మం. నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ రూరల్ : తడమళ్లలో డ్రైనేజీని శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 7 : గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అనే బేధం లేకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తడకమళ్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. అనంతరం పారిశుధ్యంపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోవడంతో స్వయంగా డ్రైనేజీని శుభ్రం చేసి, క్లోరినేషన్ చేశారు.అనంతరం యాద్గార్‌పల్లి గ్రామ పంచాయతీలో పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో వంటగదిని, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో నిపిల్లల బాగోగులు , వారికి అందించాల్సిన పౌష్టికాహారంపై గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, ప్రత్యేకాధికారులు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, తాసీల్దార్‌హరిబాబు, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఎంపీఓ మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నల్లగొండ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో చేపట్టిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరంగ్రామ ప్రత్యేకాధికారి అనంత రెడ్డితో గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రాగిని, పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఆర్డీఓ రవి

తిప్పర్తి :ర్యాలీలో పాల్గొన్న ఆర్డీఓ రవి, ఎంపీపీ విజయలక్ష్మి

తిప్పర్తి, : గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నల్లగొండ ఆర్డీఓ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రవి అన్నారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలకేంద్రంలో డ్రైనేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీని పూర్తి స్థాయిలో శుభ్ర పరిచే విధంగా చర్యలు చెపట్టాలన్నారు. కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీలింగారావు, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, ఎంపీఓ నర్సింహస్వామి, మాజీ సర్పంచ్ రొట్టెల రమేశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

దేవరకొండ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

- దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 7 : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్‌లో నీటి మట్టం తగినంత లేకపోవడంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మాజీ ప్రజాప్రతినిధుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో 59 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ అయినందున వారికి పదోన్నతికి సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీరాములు, ఎంపీపీలు పార్వతీచందునాయక్, దూదిపాల రేఖ, భవాని, సునీతాజనార్దన్‌రావు, జడ్పీటీసీ బాలునాయక్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, ముక్కమల బాలయ్య, వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల వెంకటయ్యగౌడ్, కొర్ర రాంసింగ్‌నాయక్, హరికృష్ణ, బిక్కునాయక్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మాల్ : చింతపల్లి మండలంలోని రోటి గడ్డతండాలో గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం తక్కెళ్లపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, అంగిరేకుల నాగభూషణం, శ్రీశైలం, సత్తమ్మ, ముచ్చర్ల యాదగిరి, గున్‌రెడ్డి నర్సిరెడ్డి, ఏసు, బోలగొని జంగయ్యతో పలుగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఉద్యోగోన్నతి పత్రాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 7 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం మినీ అంగన్‌వాడీలను ప్రధాన అంగన్‌వాడీలుగా అప్ గ్రేడ్ చేసింది. ఇందులో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద 25 మినీ అంగన్‌వాడీలు ఉండగా వాటిని మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు అప్‌గ్రేడ్ చేయడంతో బుధవారం సీడీపీఓ మమత ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ అంగన్‌వాడీలుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రేవతి, రాధిక, మాధవి, నజీమా, లీలాకుమారి, పద్మ, శిరీష, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులు భయాన్ని వీడి మంచి గ్రేడ్‌లు సాధించాలి :డీఈఓ

చెరువుపల్లిలో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 7: త్వరలో జరగనున్న పదోతరగతి వార్షిక విద్యార్థులు భయాన్ని వీడి మంచి గ్రేడ్‌లు సాధించాలని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. మండలంలోని చెరువుపల్లి గ్రామ ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పరీక్షల సమయంలో భయాన్ని పోగొట్టడానికి ఉపాధ్యాయులు మనోధైర్యం కల్పించాలని అన్నారు. పాఠశాలలో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వేణుగోపాలస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

గంజాయి మత్తులో యువకుడిపై దాడి !

- తీవ్రగాయాలు • ఆలస్యంగా వెలుగులోకి..

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7: గంజాయి మత్తులో యువకులు రెండువర్గాలుగా విడిపోయి ఓ యువకుడిని విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటన మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురు వీధిలో ఆదివారం జరుగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ దృశ్యాన్ని సమీపంలో ఉన్న ఓ దుకాణంలో ఉన్న వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వెలుగులోకి వచ్చింది. గాంధీనగర్ కాలనీకి చెందిన కొమ్ము గణేశ్‌పై 8 మంది యువకులు విచక్షణరహితంగా దాడి చేసి గాయ పరిచారు. దాడికి పాల్పడిన వారంతా గంజాయి మత్తులో ఉన్నట్లు తెలిసింది. కాగా ఈ యువకులంతా గంజాయి తాగడమే కాకుండా పట్టణంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన గణేశ్‌ను బంధువులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయంపై వన్‌టౌన్ ఎస్‌ఐ శ్రీనునాయక్‌ను వివరణ కోరగా ఈ విషయంపై స్టేషన్‌లో ఫిర్యాదు అందలేదని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో గంజాయి విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయని గతంలో కూడా రామచంద్ర గూడెం, తాళ్లగడ్డ, శాంతినగర్, నందిపాడు ఏరియాలో యువకులు రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం దాడులు చేసుకున్నారు. గంజాయి సరఫరా జోరుగా సాగడం వల్ల యువకులు ఘర్షణలకు పాల్పడుతున్నట్లు ప్రజలు పేర్కొన్నారు. పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గంజాయి ప్యాకెట్లు స్వాధీనం

మిర్యాలగూడ రూరల్ : గంజాయి ప్యాకెట్లు కలిగిన ఉన్న నలుగురు యువకులను రూరల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకొన్నారు. ఎస్‌ఐ సతీశ్ వర్మ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఈదులగూడేనికి చెందిన గొర్రెల్ సాయిశ్రీరాం, వెంకటాద్రిపాలెం శివారు దుర్గానగర్‌కు చెందిన కన్నెబోయిన జ్ఞానేశ్వర్,వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన గాజుల రాజు, గాజుల వంశీ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ నుంచి రెండు బైకులపై వస్తున్నారు. ఈ క్రమంలో వారిని తనిఖీ చేయగా 50 గ్రాముల గంజాయి ప్యాకెట్లు లభించాయి. బిహార్ యువకులను నుంచి కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లు మా ర్చి అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితులను మిర్యాలగూడ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

సింగారంలో పొలాలను పరిశీలిస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

మునుగోడు, ఫిబ్రవరి 7 :వరిలో చీడపీడల నివారణ, ఎరువులు- యాజమాన్యపద్ధతులపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సింగారం గ్రామంలో రైతులకు డీఏఓ పాల్వాయి శ్రవణ్‌కుమార్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతుల ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులకు పలు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అనంతరం పంట పొలాలను సందర్శించి పరిశీలించి రైతులకు యాసంగి పంటల తెగుళ్లు పై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఓ సూదగోని శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓ మాదగోని నర్సింహగౌడ్, రైతుల ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ కర్నాటి రాంబాబు, రైతులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్ర మత్స్యకారులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నందికొండ, ఫిబ్రవరి 7 : ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు తెలంగాణ సరిహద్దులోని కృష్ణానదిలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని దోచుకుంటున్నారని మత్స్య సంఘం నందికొండ అధ్యక్షుడు రమణ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎస్‌ఐ సంపత్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఆ సం ఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రతి ఏటా కృష్ణానదిలో 28 లక్షల చేప పిల్లలను నదిలో వదులుతుందని, దాంతో తమకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఆంధ్ర మత్స్యకారులు కృష్ణా నదిలోకి ప్రవేశించి ఆలీ వలలతో మత్స్య సంపద భారీ ఎత్తుగా తరలించుకు పోతున్నారన్నారు. ఈ విషయమై పలుమార్లు ఆంధ్ర మత్యకారులతో మాట్లాడిన ఫలితం లేదని తమకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని ఆంధ్ర మత్స్యకారుల రాకుండా, కృష్ణానదిలో ఆలీ వలలతో చేపల వేట చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నందికొండ మత్స్య సంఘం కార్యదర్శులు తాతారావు, సభ్యులు అప్పరావు, అప్పలరాజు, విజయ్, యేసు, శ్రీను పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రవేకుమార్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7: జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో నల్లగొండ క్రీడాకారులకు మూడు పతకాలు సాధించినట్లు తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి , మాస్టర్ ప్రవేకుమార్ తెలిపారు. పతకాలు సాధించిన క్రీడారులను బుధవారం ఆయన అభినందించి మాట్లాడారు. సబ్ జూనియర్ క్యోరుగి తైక్వాండో ఛాంపియన్‌షిప్ లో రజత పతకం, రెండు కాంస్య పతకాలు లభించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన వారిలో లింగంపల్లి హర్ష అండర్ 35 కిలోల విభాగం లో రజత పతకం, మహమ్మద్ అబ్దుల్ ముక్సిత్ 29 కిలోల లోపులో కాంస్యం, జువేరా కుల్సమ్ అండర్ 18 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు చెప్పారు. తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. యూనుస్ కమాల్ ఉన్నారు.

రేపటి నుంచి జోగ్ ఉత్సవాలు

చందంపేట, ఫిబ్రవరి 7: ఈనెల 9 నుంచి 25వ తేదీ వరకు గోపాలస్వామి (గురునానక్) జోగ్ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు కేతావత్ ఫూల్‌సింగ్ బావోజీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 9 నుంచి చింతలతండా నుంచి ప్రారంభమయ్యే జోగ్ ఉత్సవాలు చందంపేట, నేరేడుగొమ్ము మండలంలోని పలు తండాల్లో కొనసాగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 25న గోపాలస్వామి పూజ కార్యక్రమంలో భాగంగానే ఈ జోగ్ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. చందంపేట మండలంలోని యాపలపాయతండా, నేరుట్లతండా, చౌటుట్లతండా, యల్మలమంద, ఉస్మాన్‌కుంట, చాపలగేటు, దేవరచర్ల, నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్, చిన్నమునిగల్, బచ్చాపురం, మోసంగడ్డతండా, దాసర్లపల్లి, ధర్మ రేఖ్యాతండా, బుగ్గతండా, సుద్దబాయితండా తదితర గ్రామాల్లో జోగ్ ఉత్సవాలను నిర్వహించి బావోజి ఆధ్వర్యంలో ఇంటింటి జోగ్ ఉత్సవాలు కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు. మధునాయక్ వారసులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కార్పొరేషన్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సీ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ ఆనంద్

నల్లగొండ రూరల్,ఫిబ్రవరి 7: ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొంది వివిధ యూనిట్లు మంజూరైన వారు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఎస్సీ సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ అన్నారు. నల్లగొండలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి పలు అంశాలపై సమీక్ష చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పౌల్ట్రీ ఫామ్ , డెయిరీ యూనిట్లను పరిశీలించారు.

లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ,సిబ్బంది ఉన్నారు.

రెండో రోజూ కొనసాగిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7: జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కాలనీలో గల శాస నమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాసంలో గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండో రోజు బుధవారం సియాన్ క్యాన్సర్ క్లినిక్ సౌజన్యంతో క్యాన్సర్‌పై పరీక్షలు నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ అమిత్‌రెడ్డి -అఖిలరెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దాదాపు 150 మందికి పైగా పరీక్షలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యామ కవిత, వెంకటేశ్వర్లు, స్వామి, గోపా ల్‌రెడ్డి, ఇంద్రసేన, శ్రీనివాస్, సైదులు, మల్లయ్య, మల్లేశ్, అమరేందర్, పాల్గొన్నారు.

కరెంట్ తీగ తెగి కార్మికులకు గాయాలు

- ఫీడర్‌కు మరమ్మతు చేస్తుండగా ప్రమాదం

త్రిపురారం, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని 220 కేవీ సబ్ స్టేషన్‌లో బుధవారం ముకుందాపురం గ్రామానికి వెళ్లే ఫీడర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక ఫేజ్ వైర్ తెగి రిపేర్ చేస్తున్న ఇద్దరు కార్మికులకు మంటలు అంటుకున్నట్లు ఏఈ రవీందర్ రెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తుండగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న నిడమనూరు మండలం యర్రబెల్లి గ్రామానికి చెందిన ముడి నాగయ్య, తిరుమలగిరి(సాగర్) మండలం గట్టుమీది తండా గ్రామానికి చెందిన సపావత్ అశోక్ ట్రాన్స్‌ఫార్మర్‌పై కూర్చొని పనిచేస్తున్నారు.ఈ క్రమంలో ఒక వైర్ తెగి వారికి తగలడంతో మంటలు చెలరేగాయని, అక్కడే ఉన్న సిబ్బంది వెంటనే 108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. అశోక్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు పంపినట్లు నాగయ్య మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

విద్యుత్ ఉద్యోగులందరూ అక్కడే ఉండడంతో గాయపడిన వారిని త్వరగా దవాఖానకు పంపించినట్లు చెప్పారు.

జిల్లా అదనపు కలెక్టర్/ చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నల్గొండ జిల్లా

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ: నల్లగొండ

టెండరు ప్రకటన

2023-24 విద్యా సంవత్సరమునకు నల్గొండ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల నల్గొండ డిగ్రీ కాలేజీలో చదువుతున్న విద్యార్థినులకు నాన్-తెలుగు అకాడమీ రిఫరెన్స్ టెక్స్ట్ బుక్స్ సప్లై కొరకు ఆసక్తిగల టెండర్‌దారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

టెండర్ ఫారములు కొనుగోలు/పొందే సమయము	08-02-2024, 10.30 Am to 14-02-2024, 1PM (ఆఫీస్ పని వేళలలో)	టెండర్ ఫారము కొరకు Rs.5000/-DD (SBI Bank Only). District Coordinate Office, TSWREIS, Nalgonda పేరు మీద సమర్పించి TSWRS/JC (B) Chandur at Don Bosco, SLBC, Nalgonda నుండి టెండర్ ఫారములను పొందగలరు.

సీల్డ్ టెండర్ ఫారములు TSWRS/JC(B) Chandurలో సమర్పించవలసిన సమయం మరియు తేది	14-02-2024, 4 PMలోపు
సీల్డ్ టెండర్ ఫారములు అదనపు కలెక్టర్ గారి కార్యాలయములో తెరిచే తేది	15-02-2024, 11 AM

టెండర్ నియమ నిబంధనలు మరియు EMD (SBI ONLY) వివరములు ఫారములో పొందుపర్చడమైనది. జిల్లా అదనపు కలెక్టర్/ చైర్మన్ గారి ఛాంబర్ నందు టెండర్‌దారులు మరియు జిల్లా కొనుగోలు కమిటీ సభ్యుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును మరియు టెండర్ ఖరారు చెయ్యబడును. టెండర్‌లను రద్దుచేయు మరియు వాయిదావేయు అధికారం శ్రీ జిల్లా అదనపు కలెక్టర్/చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నల్గొండ జిల్లా గారికి కలదు.

గమనిక: సీల్డ్ టెండర్లు తెరిచేటపుడు మరియు టెండర్ ఖరారు చేసేటపుడు టెండరుదారులను మాత్రమే అనుమతించబడును. ఇతరులకు అనుమతిలేదు.

తేది: 07-02-2024

సం/- జిల్లా అదనపు కలెక్టర్/చైర్మన్,
జిల్లా కొనుగోలు కమిటీ, నల్గొండ జిల్లా

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/ హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది:19 ఫిబ్రవరి 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర. సం.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ టిజి	XXXXXXXXXXX0746	వేముల గోపి	46617.81	26 జూన్ 23	12.1	12.05
2	నకిరేకల్ టిజి	XXXXXXXXXXX5722	కట్ల అపర్ణ	110242	16 జనవరి 24	30	28.6

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును.

సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్